అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు



చిల్పూరు: తీగలతండాలో మాట్లాడుతున్న ఇందిర, పక్కన చారులత



లింగాలఘణపురం: బైక్ ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ అర్పిత

- కాంగ్రెస్ ఘన్‌పూర్ అభ్యర్థి ఇందిర

చిల్పూరు: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఆ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఏఐసీసీ ఎన్నికల అబ్జర్వర్ చారులతతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని ఎన్నికలు ముగియగానే చేస్తామని బీఆర్‌ఎస్ నాయకులు ప్రకటించడం శోచనీయమన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఇందిరా కోరారు. కాగా, వివిధ పార్టీల నాయకులు ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, తీగల మహేందర్, యశ్వంత్‌రెడ్డి, సాదం గట్టయ్య, యాదవరెడ్డి, ఇల్లందుల యాదగిరితోపాటు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిర తరఫున కూతుళ్ల ప్రచారం

లింగాలఘణపురం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్లు మొదలవుతాయని ఇందిర కూతుర్లు డాక్టర్ అర్పిత, అలేఖ్య అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అనిల్, మండల అధ్యక్షుడు సంపత్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. కాగా, షాపల్లి, జఫర్‌గఢ్‌కు చెందిన పలువురు ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

స్టేషన్‌ఘన్‌పూర్: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర గెలుపు ఖాయమని జెడ్పీటీసీ మారపాక రవి అన్నారు. మండలంలోని విశ్వనాథపురంలో రవి ఆధ్వర్యంలో గురువారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. అనంతరం బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు కంజర్ల అశోక్‌తో పాటు దాదాపు ముప్పై మంది రవి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు అక్కిరెడ్డి సంపత్‌రెడ్డి, మాలోతు శ్రీను, పూంద్ర తిరుపతిరెడ్డి, గుర్రపు సరోజన, మొలుగూరి రేవతి, గుర్రపు యాదమ్మ, హేమలత, ఎల్లయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మాదిగల అస్తిత్వాన్ని కాపాడుకోవాలి

ధర్మసాగర్: మాదిగల అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి, మాదిగలందరూ ఏకతాటిపైకి వచ్చి సింగరపురం ఇందిరను గెలిపించాలని దళిత సంఘాల నాయకుడు బొల్లెపాక రాజేష్ కోరారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పట్ల మహేష్, బైరపాక బాలస్వామి, రాజు, రాకేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ వాళ్లది పూటకో మాట

- హుజూరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్‌రూరల్/జమ్మికుంట/వీణవంక: వీణవంక మండలంలోని చల్లూరును మండలంగా చేస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, అదేవిధంగా గ్రామాన్ని దత్తత తీసుకుంటానని జమ్మికుంటలో జరిగిన సభలో చెప్పారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. చల్లూరు, దేశాయిపల్లి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే చల్లూరును మండలంగా చేసే బాధ్యత నాదేనని ప్రకటించారు. 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుంది బీఆర్‌ఎస్‌నే అని కానీ కాంగ్రెస్, బీజేపీ వాళ్లు పూటకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాల అమలు సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందని, రా బో యేది మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. కా ర్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు వాల బా లకిషన్‌రావు, ముసిపట్ల తిరుపతిరెడ్డి, జక్కు నారా యణ, బొంగోని రాజయ్య, తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

హుజూరాబాద్ పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో గురువారం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గొస్కుల చందు బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా పాడి కౌశిక్‌రెడ్డి గులాబీ కుండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ప్రభాకర్, రవీందర్‌రావు, తొగరు భిక్షపతి, మండలాధ్యక్షుడు సంగెం ఐలయ్య తదితరులు ఉన్నారు.



గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పాడి కౌశిక్‌రెడ్డి

గడప గడపకు బీఆర్‌ఎస్ ప్రచారం

జమ్మికుంట పట్టణంలోని 6, 8, 18, 20వ వార్డుల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపించాలని గురువారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు బొద్దుల అరుణరవీందర్, దేశిని రాధ సదానందం, ఆయా వార్డుల కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.



జమ్మికుంటలో ప్రచారం చేస్తున్న నాయకులు

6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్: కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో భీమదేవరపల్లి సర్పంచ్ సాతూరి స్వాతి, వార్డు సభ్యులు గురువారం కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధుల చేరికలు ఉంటాయని తెలిపారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హమీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని మండిపడ్డారు.

మా మద్దతు పొన్నంకే..

అక్కన్నపేట(హుస్నాబాద్): పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు మా మద్దతు ఉంటుందని తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెప్యాల ప్రకాశ్ ప్రకటించారు. మండలంలోని కట్కూర్‌లో గు రువారం తెలంగాణ అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో దళితులకు చేసింది ఏమీ లేదన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



హుస్నాబాద్: సర్పంచ్ స్వాతిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న పొన్నం ప్రభాకర్

భారీ మెజార్టీతో గెలిపించాలి

ఎల్కతుర్తి: పొన్నం ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ కోరారు. భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం మండలంలోని చింతలపల్లిలో కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ హింగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సుకినె సంతాజీ, నాయకులు పాల్గొన్నారు.

విమర్శలు మానుకోవాలి

శాయంపేట : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు మానుకోవాలని పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాజిరెడ్డి అన్నారు. గండ్ర దంపతులు మచ్చలేని నాయకులని తెలిపారు. విమర్శలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, సర్పంచ్ ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

నేడు తులసీధాత్రి నారాయణుల కల్యాణం

హన్మకొండ కల్చరల్: కార్తీకమాసం ద్వాదశి తిథిని పురస్కరించుకుని రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో శుక్రవారం తులసీధాత్రి నారాయణ (ఉసిరిక)ల కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు మంగళకైశిక ద్వాదశి పూజలు

టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా శుక్రవారం మంగళకైశిక ద్వాదశి పూజలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ డీపీపీ జిల్లా బాధ్యుడు రామిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు.

నా కొడుకు జీవితం మీ చేతుల్లో పెడుతున్నా..

- విజయభేరి సభలో ఆకట్టుకున్న ప్రణవ్ తల్లి పద్మశ్రీ ప్రసంగం

జమ్మికుంట: 'అమెరికాలో చదువుకొని, ఉద్యోగం చేస్తున్నా తృప్తి లేదు, రాజకీయం ద్వారా ప్రజలకు సేవ చేయాలనుందని పదే పదే నాతో చెప్పాడు, ఒక్కగానొక్క జీవితం మీ చేతుల్లో పెడుతున్నాను' అంటూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల ప్రణవ్ తల్లి పద్మశ్రీ గురువారం జమ్మికుంట కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రణవ్‌కు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. వొడితెల రాజేశ్వర్‌రావు ఆశయాలను కొనసాగించేలా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వేడుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుజూరాబాద్ ప్రజల భవిష్యత్, సంక్షేమం బాధ్యతగా చూసుకుంటాడని, నాది హామీ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డైనమిక్ లీడరని, రాష్ట ప్రజలకు ఆయనతో మంచి జరుగుతుందని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తారని పేర్కొన్నారు. రాజకీయం తెలియదంటూనే పద్మశ్రీ ప్రసంగం ఆకట్టుకుంది.



మాట్లాడుతున్న పద్మశ్రీ

కాంగ్రెస్‌లో చేరిక

వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి సర్పంచ్ పంజాల అనూషసతీశ్ గౌడ్, ఎంపీటీసీ రాధారపు రాంచంద్రం బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వొడితెల ప్రణవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎంపీపీ బొబ్బల మల్లమ్మప్రేమానందం, హిమ్మత్‌నగర్ మాజీ సర్పంచ్ మ్యాక వీరయ్య, బీజేపీ నాయకులు వావిలాల సత్యనారాయణ కాంగ్రెస్‌లో చేరిన అనంతరం మాట్లాడారు. బీఆర్‌ఎస్‌కు ఆధారణ తగ్గుతుందని, అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని ప్రకటించారు.

క్లుప్తంగా

టిప్పర్ ఢీ కొని మహిళా దుర్మరణం

దామెర: టిప్పర్ ఢీ కొని మహిళా మృతి చెందిన సంఘటన మండలంలోని ముస్త్యాలపల్లిలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం. ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన మందపల్లి సుధాకర్ తన భార్య జ్యోతితో కలిసి గురువారం ఉదయం వరంగల్ నుంచి స్కూటీపై స్వగ్రామానికి వస్తుండగా ముస్త్యాలపల్లి కూడలి వద్దకు రాగానే టీఎస్ 02 యూఏ 2322 నంబర్‌గల టిప్పర్ అతి వేగంతో వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న జ్యోతికి తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందగా భర్త సుధాకర్ చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుటుంబ కలహాలతో కూలీ ఆత్మహత్య

ఆత్మకూరు: కుటుంబ కలహాలతో వ్యవసాయ కూలీ ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మండలంలోని నీరుకుళ్లలో గురువారం చోటుచేసుకుంది. చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామాని చెందిన బండి రాజు(35) పదేళ్ల క్రితం ఎలుకుర్తికి చెందిన సునీతతో వివాహం జరిగింది. మంగళవారం అత్తగారి ఊరైన ఎలుకుర్తికి వెళ్లాడు. అక్కడ భార్యతో గొడవ జరిగింది. కుమారుడిని తీసుకొని నీరుకుళ్లకు వచ్చాడు. బుధవారం ఉదయం కుమారుడిని పాఠశాలకు పంపించి అతడి తమ్ముడు చిరంజీవికి ఫోన్ చేసి చనిపోతున్నానని చెప్పాడు. దీంతో చిరంజీవి తండ్రికి సమాచారం ఇవ్వగా ఇంటికి వెళ్లి చూసే సరికి ఇంటి దూలానికి చీరతో ఉరేసుకొని వేలాడుతూ కనిపించాడు. మృతుడిక ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి సారమల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్‌రెడ్డి తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

శాయంపేట : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన నన్నెబోయిన ఐలయ్య(40) చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. ఎస్సై దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన నన్నెబోయిన ఐల్యయ వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈనెల 21న ఆవులకు నీళ్లు తాగిస్తున్న క్రమంలో ఆవు బెదిరిపోయి ఐలయ్య పైనుంచి వెళ్లింది. దీంతో అతడి తల భాగంలో బలమైన దెబ్బ తగలడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి ఐలయ్య బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కొప్పులలో మొదటి పోస్టల్ బ్యాలెట్

శాయంపేట: మండలంలోని కొప్పులలో మొదటి పోస్టల్ బ్యాలెట్ ఓటును తహసీల్దార్ సుభాషిణి, ఎంపీడీఓ కృష్ణమూర్తి, ప్రొసీడింగ్ ఆఫీసర్ ఏపీఓ, ఓపీఓ, గోరికొత్తపల్లి తహసీల్దార్, రేగొండ ఎంపీడీఓ సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ ఓటును స్వీకరించారు. సాధోనిపల్లి, కాట్రపల్లి, వసంతాపూర్, నేరేడుపల్లి, మైలారం, పెద్దకోడెపాక, మాందారిపేట, సూరంపేట, గట్లకానిపర్తి, కొత్తగట్టుసింగారం, గోవిందాపూర్‌కు చెందిన 14మంది వృద్ధులను గుర్తించి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు స్వీకరిస్తామన్నారు.

కమలాపూర్: మండలంలోని 37 మంది వృద్ధులు, దివ్యాంగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ మాధవి గురువారం తెలిపారు. భీంపల్లి, మర్రిపల్లిగూడెం, మర్రిపల్లి, జూజునూర్‌పల్లి, పంగిడిపల్లికి వెళ్లి 17 మందితో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు స్వీకరించినట్లు తెలిపారు. మిగతా 20 మంది వద్దకు నేడు వెళ్లి స్వీకరించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

రోడ్డుపై లీకేజీ అయిన ఇంజన్ ఆయిల్

నడికూడ: మండలంలోని కంఠాత్మకూర్ గ్రామ శివారు పరకాల–అంబాల ప్రధాన రహదారిపై గురువారం ఉదయం గుర్తుతెలియని వాహనం నుంచి ఇంజన్ ఆయిల్ లీకేజీ అయింది.



ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా



టేకుమట్ల: ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న కీర్తిరెడ్డి



శాయంపేట: మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

టేకుమట్ల: మీ ఇంటి ఆడబిడ్డగా ఓటేసి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గర్మిళ్లపల్లి, రామకిష్టాపూ(వి), రాఘవాపూర్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బీజేపీ రావాలని అన్నారు. గోపాల్, గుర్రపు నాగరాజు, గీద సుమన్, బండారి సమ్మయ్య ఉన్నారు.

చిట్యాల మండలం అందుకుతండాలో..

చిట్యాల మండలం అందుకుతండాలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంటే అభివృద్ధి ఎంతో ఉంటుందని అన్నారు.

బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి

శాయంపేట: గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని నేరేడుపల్లి, కాట్రపల్లి, కొప్పుల, పెద్దకోడెపాక గ్రామాల్లో గురువారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి సత్యనారాయణరావు కేవలం పదవుల కోసమే పాకులాడుతున్నారని విమర్శించారు.

భూపాలపల్లి రూరల్: బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి గెలుపు కోరుతూ.. పట్టణంలోని 29వ వార్డులో మల్లిక సదానందం, 17వ వవార్డులో దొంగల రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

బీజేపీని గెలిపించాలి

శాయంపేట: ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి బీజేపీ ఉందని ప్రధాని మోదీ ప్రకటించిన సందర్భంగా మాదిగలందరూ ఆ పార్టీకి అండగా నిలవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు విజయ్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి కీర్తిరెడ్డిని గెలిపించాలని కోరారు.

కేంద్ర బలగాల కవాతు



పరకాల: ఈనెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గంలోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు గురువారం కవాతు నిర్వహించారు. వెల్లంపల్లి, పెద్దరాజీపేటలో కవాతు చేపట్టి, ప్రజలు ఏలాంటి భయం లేకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సీఐతో పాటు ఎస్సైలు శివకృష్ణ, రమేష్, రవీందర్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ జాతీయ ఉపాధ్యక్షుడిగా డాక్టర్ సిరికొండ శ్రీనివాసాచారి

పరకాల / శాయంపేట : బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా సిరికొండ శ్రీనివాసాచారి నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షుడు, రాజ్య సభ్యుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో నియామక పత్రం అందించారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన బగ్గి రాజుముదిరాజ్ నియామకం అయ్యారు.

సహకార సంఘం ఉపాధ్యక్షుడిగా ఆదామ్

ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సహకార సంఘం ఉపాధ్యక్షుడిగా ముత్తారం గ్రామానికి చెందిన కదారి ఆదామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం అధ్యక్షుడు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అధ్యక్షతన, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సునీల్ ఆధ్వర్యంలో గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సంఘం సభ్యుడు కనుకయ్య, మారుపాటి జయపాల్‌రెడ్డి, భాగ్య, రవీందర్‌రెడ్డి, రాములు, కనుకమ్మ, వీరయ్య, మూగయ్య, మహేందర్, శ్రీనివాస్, జనరల్ మేనేజర్ రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు మాజీ జెడ్పీటీసీ రాజీనామా

వేలేరు : మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, ఆత్మ జిల్లా చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. బీఆర్‌ఎస్‌లో ఉద్యమకారులకు గుర్తింపు లేదని, అవమానాలే ఎదురవుతున్నాయని ఆవేదనతో రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్ కార్యచరణపై అనుచరులతో చర్చించి ఏపార్టీలో చేరాలో నిర్ణయం తీసుకుంటానని ఆయన తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

శాయంపేట : స్థానిక సర్పంచ్ కందగట్ల రవి బీఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు కండువా కప్పి ఆహ్వానించారు. ఆయనతో పాటు కో ఆప్షన్ సభ్యుడు సాదిక్, మాజీ వార్డు సభ్యుడు రవీందర్, నాయకులు సదాశివుడు చేరినవారిలో ఉన్నారు.

సంక్షేమం చూసే బీఆర్‌ఎస్‌లో చేరికలు



పార్టీలో చేరిన వారితో సతీశ్‌కుమార్



సతీశ్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న డాక్టర్ మాధవి, మహిళలు

- ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు
- హుస్నాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్

హుస్నాబాద్: పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ సమక్షంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఏబీవీపీ నాయకుడు శివకుమార్‌తో పాటు 50 మంది, ఆరపల్లికు చెందిన 30 మంది, పొట్లపల్లికి చెందిన 30 మంది, అక్కన్నపేట మండలం మొత్కులపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు, 25 మంది పాలకవర్గ సభ్యులు, చౌటపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 30 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి సతీశ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసే నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించండి..

హుస్నాబాద్/కోహెడ(హుస్నాబాద్): బీఆర్‌ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి గురువారం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తు కు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు సుప్రజ, రమాదేవి పాల్గొన్నారు. అలాగే కోహెడ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు సతీశ్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కోహెడ ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, సుకుమార్, వెంకటస్వామి, శంకర్, నాగరాజు, జగదీశ్, నర్సయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

హుస్నాబాద్: ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని బీఆర్‌ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు నేషనల్ లేబర్ కో ఆపరేటివ్ డైరెక్టర్ దండుడల రాజ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లింగాల సాయన్న, సర్పంచ్ గద్దల సంపత్ అన్నారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో గురువారం మాట్లాడారు. తెలంగాణలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించుకోవాలని సూచించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.